801) రామక్రియ/కేదారగౌళ

ప|| ఆఱడి బెట్టగనేల అతనినింతేసి నీవు| మీరక బంగారుపీట మీద గూచుండవే||

చ|| కొంగువట్టి తియ్యనేలె కొసరనేమిటికే| సంగతెరిగిన నెరజాణవిభుని|
ముంగిటనున్నాఁడతడు మొక్కితే నెఱుక గాదా| రంగుగ తానే వచ్చె రావే లోపలికి||

చ|| విన్నపము సేయనేలే వేడుకొననింత యేలే| సన్నతెలిసినయట్టి సరసునికి|
కన్నాఁడు నీగుట్టువేళగాచుటె తగులు గాదా| పన్ని నిన్ను నేలీగాని పఱవవే పానుపు||

చ|| చనువున తిట్టనేలే చవులు చూపగనేలే| యెనసిన శ్రీవేంకటేశునెదుట|
ననిచి వున్నాఁడితడు నగుటే వుంకువ గాదా| తనివినొందించి ఇంకా తడవవే కాగిట||